చలి.. వణికిస్తున్నది..

- జిల్లాను వణికిస్తున్న చలి
- గణనీయంగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- బయటకు వచ్చేందుకు జంకుతున్న ప్రజలు

పొగ మంచుతో శంకర్‌పల్లి నుంచి హైదరాబాద్ వెళ్లే రహదారి

షాబాద్, డిసెంబర్ 18: జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో ఉదయం నుంచి రాత్రి వరకు చల్లటి గాలులు వీస్తున్నాయి. వారం రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ఉదయం 8గంటల వరకు మంచు కమ్ముకుంటున్నది. చలి తీవ్రం కావడంతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. అలర్జీ, ఆస్తమా, శ్వాస కోశ సంబంధిత వ్యాధులు, బీపీ, గుండె సంబంధిత వ్యాధులు కలిగిన వారు జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చలి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఉన్ని దుస్తులను వినియోగిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని దుకాణాల వద్ద స్వెటర్లను కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల్లో మంటలు ఏర్పాటు చేసుకుని కొద్ది సేపు మంటల వద్ద జనాలు కూర్చుని చలి నుండి రక్షణ పొందుతున్నారు.

మంచు గుప్పిట్లో గ్రామాలు

జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల పరిధిలో తెల్లవారు జాము నుంచే మంచు గుప్పిట్లో గ్రామాలను కమ్ముకుంటున్నాయి. తెల్లారి ప్రజలు రోడ్డుపైకి రావాలంటే మంచు దుప్పటి కమ్ముకుంటుంది. వాహనాలపై వెళ్లే ప్రజలు చలి తీవ్రతకు తట్టుకునే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అదే విధంగా రాత్రి సమయాల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతం అవుతుంది. సాయంత్రం 5గంటలు దాటితే చాలు జనాన్ని చలి వణికిస్తున్నది.

జాగ్రత్తలు తప్పనిసరి...

జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జోరుగా వీస్తున్న గాలులు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడుగా గాలిలో తేమశాతం పెరుగడంతో ఉదయం వేళల్లో చాలా గ్రామాల్లో పొగమంచు కమ్ముకుంటున్నది. తెల్లవారు జామున 5 నుంచి ఉదయం 8గంటల వరకు గ్రామాలతో పాటు రహదారులను మంచు తెరలు కమ్మేస్తున్నాయి. మంచు కమ్ముకోవడంతో ఉదయం పూట వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్తున్నారు. చలి గాలుల తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.

షాబాద్ మండలం పోతుగల్‌లో చలి మంట

విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 18 : ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. కొందుర్గు, కేశంపేట, చౌదరిగూడెం మండలాల విద్యాధికారులు, ఎంపీడీవో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల కన్న మిన్నగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడాలన్నారు.

గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నందిగామ,డిసెంబర్18 : గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి అన్నారు. సోమవారం మొదళ్లగూడ గ్రామంలో గ్రామ పంచాయతీ భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమాప్రవీణ్‌రెడ్డి, ఎంపీటీసీ కట్న మాధవి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18: ఇబ్రహీంపట్నం అయ్యప్ప స్వామి గుడి మూడొవ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అయ్యప్ప స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం గురుస్వాములను సన్మానించారు. కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, కౌన్సిలర్ సత్యనారాయణ, పొట్టి రాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

LOST OF DOCUMENTS

★నేను అనగా చల్లా అనురాధ భర్త పేరు రఘువర్ధన్ రెడ్డి అడ్రస్ బండ్లగూడ జాగీర్, రంగారెడ్డి జిల్లా. నేను బండ్లగూడ జాగీర్‌లో సర్వే నెంబర్ 41/Part 43 లో ప్లాట్ నెంబర్ 202 రాగ రెసిడెన్సీ అభ్యుదయ నగర్ 15/A, 15/B లో మొత్తం 100 గజాల ఇంటి స్థలం కొనుగోలు చేశాను. ఈ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ 05-10-2023 రోజున నేను చేవెళ్ల నుండి షాద్ నగర్‌కి బస్‌లో వెళ్తుండగా షాబాద్ సమీపంలో నా యొక్క డాక్యుమెంట్స్ పోయినవి. ఈ విషయంపై షాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. దీనిపై ఎవరికన్నా అభ్యంతరం ఉంటే తెలుపగలరు. ఫోన్ నం. 9848304053
NT-00

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలుగు బోధన కోసం దరఖాస్తుల ఆహ్వానం

చేవెళ్లటౌన్, డిసెంబర్ 18: చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగులో బోధించుటకు అర్హులైన అధ్యాపకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు సబ్జెక్టులో (పీజీలో 55శాతం -ఎస్సీ, ఎస్టీ- 50 శాతం మార్కులు కలిగి ఉండి) NET, SLET, SET, PH.D, బోధనలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నెల 20వ తేదీన పూర్తి వివరాలతో సాయంత్రం 5 గంటలోగా కళాశాలలో అందజేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, డిసెంబర్ 18 : కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల మండల కేంద్రంలో దొరగంటి జంగయ్య, తాహెరాబేగం వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సోమవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఐదు వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముత్తి జంగయ్యను ఆయన పరామర్శించి రూ.4 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు వేణుగోపాల్, లక్ష్మయ్య, మల్లయ్య, భిక్షపతి, రామచందర్‌నాయక్, జహంగీర్‌అలీ, సత్యం, శ్రీనివాస్, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

బస్ సర్వీస్‌లను పెంచాలని వినతి

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్, డిసెంబర్18 : నగరానికి అతి సమీపంలో ఉన్న నాగిరెడ్డిగూడ గ్రామానికి గతంలో వచ్చిన విధంగా బస్ సర్వీస్‌లు రావడం లేదని, వాటిని పునరుద్ధరించాలని గ్రామస్తులు ఆర్టీసీ అధికారులను కోరారు. సోమవారం మెహిదీపట్నం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కీసరి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి డిసెంబర్ 18 : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపూర్ గ్రామంలో కౌన్సిలర్ లక్ష్మమ్మ రాంరెడ్డి నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవ చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, నాయకులు ప్రవీణ్‌కుమార్, పాండురంగారెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహోత్సవానికి ఆహ్వానం..

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో బుధవారం నుంచి ఆదివారం వరకు గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి తెలిపారు. గ్రామస్తులు ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు ఎదిరె రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి నిరంతరం కృషి

పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, డిసెంబర్ 18 : అభివృద్ధిలో మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ భారతమ్మతో కలిసి ఆయన ప్రారంభించారు. అభివృద్ధి పనుల్లో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ నరేశ్, నాయకులు నర్సింహాగౌడ్, లాయక్‌అలీ, జంగయ్య, సాబేర్, అంజి, నర్సింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, డిసెంబర్18: తక్కళ్లపల్లి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కోసం మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సందీప్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962